వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 18 అక్టోబరు 2026

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

### ఈనెల 23న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

### బీజేపీ మండల కార్యశాలలో మండల అధ్యక్షుడు:బూరుగుపల్లి పరమేష్ పిలుపు.



వేములవాడ, అక్టోబర్ 17 (వాయిస్ టుడే): వేములవాడ రూరల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ హాజర య్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ, రైతులకు సమయానికి విద్యుత్ సరఫరా కాకపోవడం, సాగునీరు అందక పోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించి, వారి పంటల ను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వేములవాడ రూరల్ మండల రైతులకు పిలుపునిచ్చారు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమితులైన జంకె మధు, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన నల్ల వెంకటరెడ్డి గార్లను మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మండల పదాధికారులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

**– నిబంధనలు పాటించాలి**

**– చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఏసీపీ గజ్జి కృష్ణ**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్–17 వాయిస్ టుడే: దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సూచించారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసీపీ గజ్జి కృష్ణ హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు సంతోషంగా జరుపుకునే పండుగ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.దుర్గాదేవి ఊరేగింపుల్లో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ట్రాక్టర్లపై చిన్నారులను కూర్చోబెట్టి వాహనాలు నడపవద్దని, ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రహదారులపై గుంతలు, స్పీడ్ బ్రేకర్లను గమనిస్తూ వాహనాలను నెమ్మదిగా నడపాలని సూచించారు. డ్రైవర్లు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా చిన్నారులు ట్రాక్టర్ టైర్ల కింద పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఊరేగింపులో మహిళలు కోలాటం ఆడే సమయంలోనూ, రహదారుల పక్కన విశ్రాంతి తీసుకునే సందర్భాల్లోనూ ట్రాక్టర్ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.

**నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఏసీపీ సూచించారు. చెరువుల్లోకి చిన్నారులను దిగనివ్వకూడదని, నిమజ్జన ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. క్రేన్ సౌకర్యం లేని నేపథ్యంలో పెద్దవారే తగిన జాగ్రత్తలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. నిమజ్జనం సమయంలో జరిగే చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ప్రాణనష్టానికి దారితీసి కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఏసీపీ గజ్జి కృష్ణ కోరారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్ రెడ్డి, పోలీసుసిబ్బంది,వివిధ గ్రామాల దుర్గాదేవి ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కుంకుమ పూజ మరియు అన్న ప్రసాద వితరణ

రాయికల్ : వాయిస్ టుడే శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాథ ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారు శనివారం రోజున శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. చండీ పరివార్ సభ్యులు అమ్మవారిని కన్నుల విందుగా అలంకరించారు.ఈ సందర్భంగా దాదాపు 500 మాతలచే సామూహిక మహా కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గుడి కోట ఆలయ అభివృద్ధి కమిటీ సహకారంతో కుంకుమ పూజలో పాల్గొన్న మాతలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో బోనాలు

**– అశోక్‌నగర్‌లో ఆధ్యాత్మిక శోభ!**

రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని అశోక్‌నగర్ వీధిలో చిన్నారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చొరవతో నిర్వహించిన ఈ వేడుకలు వీధిలో ఆధ్యాత్మిక సందడిని నింపాయి.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల ఆకట్టుకునే వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులే సమితిని ఏర్పాటు చేసి భక్తి కార్యక్రమాలను నిర్వహించడం స్థానికులను ఆకట్టుకుంది. ఉత్సవాలతో అశోక్‌నగర్ వీధిలో పండుగ వాతావరణం నెలకొంది.

## లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చిన విశ్వపాలిని అమ్మవారు

### ఘనంగా కుంకుమార్చనలు, విశేష పూజలు

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ శ్రీ శివ భక్త మార్కండేయ మందిరంలో విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేపట్టి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సమక్షంలో ఘనంగా కుంకుమార్చనలు నిర్వహించారు. లక్ష్మీదేవి అనుగ్రహం కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ శివ భక్త మార్కండేయ మందిరం ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



## ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్దే మా లక్ష్యం

### మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 17 : చెంగిచెర్ల డివిజన్‌లో పెద్ద క్రాంతి, చిన్న క్రాంతి కాలనీల్లో పర్యటనలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం బోడుప్పల్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, కాలనీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.శనివారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో ఉన్న పెద్ద క్రాంతి, చిన్న క్రాంతి కాలనీల్లో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త కిషోర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్,కొత్త చందర్ గౌడ్, కుర్రి శివ శంకర్, కుర్రి మహేష్,రసాలు కుమార్ యాదవ్,తో కలిసి వజ్రేష్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, అంతర్గత రహదారులు, తాగునీటి కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని, ప్రతి సమస్య పరిష్కారానికి బాధ్యతతో కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలు, సురక్షితమైన డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని, కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని వజ్రేష్ యాదవ్ తెలిపారు.



## కృష్ణదేవరాయ ట్రస్టుకు ఎన్నారై సంగానీ రజనీకాంత్ రూ.50 వేల విరాళం

### జిల్లా కార్యాలయ నిర్మాణం, అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం

సూర్యాపేట: శ్రీ కృష్ణదేవరాయ ట్రస్టు జిల్లా కార్యాలయ నిర్మాణం, అభివృద్ధి, సేవా కార్యక్రమాల నిర్వహణకు ఎన్నారై సంగానీ రజనీకాంత్ రూ.50 వేల విరాళం అందజేశారు. మున్నూరు కాపు సామాజిక వర్గ సంక్షేమం, ఐక్యత, భవిష్యత్తు తరాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిని కాంక్షిస్తూ రజనీకాంత్ అందించిన విరాళం అభినందనీయమన్నారు. దాతల సహకారం ట్రస్టుకు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దోహదపడుతుందని తెలిపారు. రజనీకాంత్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ట్రస్టు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ హయాంలోనే అవినీతి, అక్రమాలు జరిగాయి : సూర దేవరాజు

**– ఎల్‌నినోపై రైతులను అయోమయానికి గురిచేయొద్దు**

**– కాళేశ్వరం, సెస్ అక్రమాలపై కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి విమర్శలు**



సిరిసిల్ల, అక్టోబర్ 17 (వాయిస్ టుడే): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు జరిగాయని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. గతంలో రైతులకు ముందస్తు అవగాహన కల్పించక పోవడం వల్ల నష్టాలు ఎదురయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, నాణ్యతా లోపాలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిందని, ప్రాజెక్టు పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సిరిసిల్ల సెస్ పరిధిలో 2014--2022 మధ్య రూ.94 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ప్రభుత్వ ఆడిట్ నివేదికలో వెల్లడైందని ఆరోపించారు. రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉద్దేశంతో సెస్‌ను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేసినట్లు వివరించారు. విద్యుత్ సంక్షోభానికి గత ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శిస్తూ, రైతుల సమస్యలపై రాజకీయాలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు ఆకునూరి బాలరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శులు గాజుల నరేష్, వెంగళ అశోక్, మాజీ పట్టణ అధ్యక్షుడు పత్తిపాక లక్ష్మీరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్ పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

**– నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ**

సిరిసిల్ల, అక్టోబర్ 17 (వాయిస్ టుడే):పట్టణం లోని నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్య, వ్యాపారం, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో ప్రజలు అభివృద్ధి సాధించాలని, సిరిసిల్ల పట్టణం అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దుర్గామాత కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తున్న నవదుర్గ సేవాసమితి సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ నవదుర్గ సేవాసమితి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ సభ్యులు పాశిగంటి రమ్య సత్యనారాయణ, మంచే రేణుక శ్రీనివాస్, కూర భాగ్యలక్ష్మి దేవరాజు, కొండ వర్షిని నరేష్, ఊరకొండ లక్ష్మీ రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాశికంటి లవన్, శ్రీరామ్ విష్ణు, నవదుర్గ సేవాసమితి మండప నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రత్యేక పూజలు

కరీంనగర్,అక్టోబర్ 16(వాయిస్ టుడే): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన మహాశక్తి ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లికి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,గోపు మల్లారెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,రేవెల్లి రాజలింగం,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తమిశెట్టి రాజేష్,రామినేని రమణయ్య,కనకం అశోక్,రాపాక రాజేశ్వర్,కుంభం చిరంజీవి, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మందల సంపత్ రెడ్డి,ముక్కెర సతీష్ కుమార్,ఏ.రామాంజనేయులు, దూలం వీరస్వామి,విశ్వనాథుల వీరకుమార్,గుడాల మహేందర్ ఉన్నారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**